Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 212 | శనివారం 24 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# కేరళలో మార్పు అనివార్యం..

- అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది: నరేంద్ర మోదీ
- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

2లో



## అమెరికా సుంకాలతో
# సంక్షోభంలోకి జౌళి రంగం

- ప్రధాని మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలి
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

అమెరికా విధించిన అధిక సుంకాల కారణంగా దేశ జౌళి రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని లోక్?సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ

2లో



## స్టూడెంట్‌గా
# సీఎం రేవంత్ రెడ్డి

- రేపటి నుంచి కెన్నడి స్కూల్‌లో క్లాసులకు హాజరు

హైదరాబాద్ - సూర్య వాస్తవం



ఎప్పుడూ పరిపాలనా వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థిగా వచ్చారు. ఆదివారం నుంచి అమెరికాలోని హార్వర్డ్ కెన్నడీ స్కూల్ క్యాంపస్‌లో జరిగే ప్రత్యేక తరగతులకు ఆయన హాజరు కానున్నారు. ఇందుకోసం సీఎం దావోస్ నుంచి నేరుగా అమెరికాకు వెళ్లిన సంగతి విదితమే. కాగా కెన్నడీ స్కూల్‌లో ఈనెల 30 వరకు స్పెషల్ క్లాసులు కొనసాగనున్నాయి. హార్వర్డ్ యూనివర్శిటీ నిర్వహిస్తున్న 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' అనే ప్రత్యేక కోర్సులో చేరిన సీఎం అందులో భాగంగా ఇప్పుడు క్లాసులకు హాజరవుతున్నారు. కోర్సులో భాగంగా వాస్తవ ప్రపంచంలోని సమస్యలను కేస్ స్టడీస్‌గా తీసుకుని, వాటికి పరిష్కారాలు కనుగొనటంపై ప్రధానంగా దష్టి సారిస్తారు. ప్రత్యేక తరగతులు పూర్తయిన తర్వాత అక్కడి యూనివర్శిటీ నుంచి సీఎం సర్టిఫికెట్ అందుకుంటారు. అనంతరం ఫిబ్రవరి 2న ఆయన హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...
# బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్



అమరావతి- సూర్య వాస్తవం

"టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరపున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా

- మిగతా 2లో..

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న వైఎస్ షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## 2027 గోదావరి పుష్కరాలకు
# ఇప్పటినుంచే సిద్ధం కావాలి

- సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- దాదాపు 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వ అంచనా
- పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కొత్తగా 139 ఘాట్లు నిర్మించాలని ప్రణాళిక రూపకల్పన
- ఆరు జిల్లాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు



అమరావతి- సూర్య వాస్తవం

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున

- మిగతా 2లో..



# థాంక్యూ పవనన్నా...
## మీ మాటలే నాకు బలం

- మంత్రి నారా లోకేశ్
- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- విద్యా, ఐటీ రంగాల్లో లోకేశ్ చేస్తున్న కృషిని కొనియాడిన పవన్
- "పవన్ అన్న" అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్

అమరావతి- సూర్య వాస్తవం

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్

- మిగతా 7లో..

# కేరళలో మార్పు అనివార్యం..

- అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది: నరేంద్ర మోదీ
- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు.

కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యనించారు.

## అమెరికా సుంకాలతో

# సంక్షోభంలోకి జౌళి రంగం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశ టెక్స్‌టైల్ రంగాన్ని రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్ రంగంలోని సంక్షోభంతో ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ముప్పును ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోషల్‌మీడియా ఎక్స్‌లో రాహుల్‌గాంధీ ఒక పోస్టు చేశారు. అలాగే, ఇటీవల హర్యానాలో ఒక వస్త్ర కర్మాగారాన్ని సందర్శించిన వీడియోను కూడా రాహుల్ గాంధీ షేర్ చేశారు. 'అమెరికా విధించిన 50 శాతం సుంకాలు, అనిశ్చిత దేశ వస్త్ర ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి' అని రాహుల్ తన పోస్టులో తెలిపారు. 'ఉద్యోగాలు కోల్పోవడం, ఫ్యాక్టరీ మూసివేతలు, తగ్గిన ఆర్డర్లు మన 'డెడ్ ఎకానమీ' యొక్క నిజం' అని రాహుల్ జోడించారు. అయినా ప్రధానమంత్రి పట్టించుకోవడం లేదని విమర్శించారు. '4.5 కోట్లకు పైగా ఉద్యోగులు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ మోడీ ఎటువంటి ఉపశమనం ఇవ్వలేదు. సుంకాల గురించి మాట్లాడ్డం లేదు. మోడీజీ, మీరు బాధ్యతయుతమైన పదవిలో ఉన్నారు. దయచేసి ఈ విషయంపై మీ దృష్టిని మళ్లించండి' అని రాహుల్ గాంధీ తెలిపారు.

## 2027 గోదావరి పుష్కరాలకు

# ఇప్పటినుంచే సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో

# 23 మంది విద్యార్థులకు అస్వస్థత





కణేకల్- సూర్య వాస్తవం: కణేకల్ మండలం 43 ఉడేగోళం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 129 మంది కి గాను 23 విద్యార్థులు ఇంటికి చేరుకున్న వెంటనే కడుపునొప్పి, విరోచనలతో అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు వెంటనే పిల్లలను కణేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు డాక్టర్ షరీఫ్ మరియు డాక్టర్ అబ్దుల్ సలాం తక్షణమే విద్యార్థులను పరిశీలించి, సముచిత వైద్యం అందించారు. డాక్టర్లు వెల్లడించిన వివరాల ప్రకారం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉంది. ప్రాథమికంగా ఈ అస్వస్థత ఫుడ్ పాయిజనింగ్ కారణంగా ఏర్పడినట్టే అనుమానం వ్యక్తం అవుతోంది. ఈ విషయం తెలిసిన ఎస? నాగమధు మరియు డిప్యూటీ ఎమ్మార్వో విశ్వనాథ్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత అధికారులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించగా, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది.

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...

# బ్యాంకర్లు కూడా సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్‌ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్‌ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. "బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్‌ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్‌ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు.

"క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఫీూాం) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ

## హంద్రీ-నీవా నుంచి నీటి

# తరలింపులో సరికొత్త రికార్డ్...

- చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పిన మంత్రులు
- హంద్రీ-నీవా నుంచి రాయలసీమకు తొలిసారిగా 40 టీఎంసీల నీటి తరలింపు
- కేవలం 190 రోజుల్లోనే డిజైన్డ్ కెపాసిటీని మించిన ప్రవాహం
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రాయలసీమ మంత్రులు
- మరో 10 టీఎంసీలు తరలించి 50 టీఎంసీల రికార్డుకు సీఎం ఆదేశం
- సీమలోని అన్ని చెరువులు నింపడమే లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



అమరావతి- సూర్య వాస్తవం

రాయలసీమ సాగునీటి చరిత్రలో హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఓ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ప్రాజెక్టు చరిత్రలో తొలిసారిగా 40.109 టీఎంసీల నీటిని రాయలసీమ జిల్లాలకు తరలించి ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ అరుదైన రికార్డును నెలకొల్పింది. కేవలం 190 రోజుల్లోనే ప్రాజెక్టు డిజైన్డ్ కెపాసిటీని మించి ఈ స్థాయిలో నీటిని తరలించడం గమనార్హం. ఈ చారిత్రక ఘట్టం నేపథ్యంలో, రాయలసీమకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, పక్కా ప్రణాళిక వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. గతంలో కేవలం ఒక పంపుతో నీటిని తీసుకునే పరిస్థితి ఉండేదని, టీడీపీ హయాంలోనే 6 పంపులకు సామర్థ్యం పెంచగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని 12 పంపులకు పెంచిందని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేయడం కూడా మరో రికార్డని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. హంద్రీ-నీవాలో భాగమైన మచ్చుమర్రి ప్రాజెక్టు నిర్మాణం ఒక మేలిమలుపు అని, దాని వల్లే నేడు ఈ సత్ఫలితాలు సాధ్యమయ్యాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు. సీఎం చంద్రబాబు నిరంతర పర్యవేక్షణతోనే ఇది సాకారమైందని మంత్రులు పేర్కొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ రికార్డుతో సంతృప్తి చెందవద్దని, మరో మైలురాయిని అందుకోవాలని అధికారులను ఆదేశించారు. హంద్రీ-నీవా ద్వారా 50 టీఎంసీల వరకు నీటిని తరలించి రాయలసీమలోని ప్రతి చెరువు, రిజర్వాయర్?ను నింపాలని స్పష్టం చేశారు. అన్ని జలాశయాలు నిండినప్పుడే తనకు నిజమైన సంతోషమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలోగా అదనంగా మరో 10 టీఎంసీలను తరలించి, మొత్తం 50 టీఎంసీల లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

# థాంక్యూ పవనన్నా...

## మీ మాటలే నాకు బలం

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఇవాళ (జనవరి 23) మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి. అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు" అని తన పోస్టులో పేర్కొన్నారు

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న వైఎస్ షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

అమరావతి- సూర్య వాస్తవం

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# సంపాదకీయం

## మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు



**మా**యమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటను అందెశ్రీ ఏ టైంలో పాడాడో కానీ. ఆర్థిక సంబంధాలతో ముడిపడి ఉన్న సమాజంలో మానవత్వం మంట కలుస్తోంది. ఆస్తి కోసమో, పడక సుఖం కోసమో క్షణికావేశంలో చంపేస్తున్నారు.. తెల్లారిలేస్తే భర్తను చంపిన భార్య, భార్యను చంపిన భర్త, ఆస్తి కోసం తండ్రి అంత్య క్రియలను నిలిపివేశాడు కుమారుడు ఇవే కనిపిస్తున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య.. ప్రియురాలితో కలిసి జీవించేందుకు భార్య ప్రాణాలు తీసిన భర్త! ఇటీవలి కాలంలో తరచుగా కనిపిస్తున్న వార్తలివి!! భర్త ఎల్లప్పుడూ తిడతాడనో.. భార్య సాధిస్తోందనో.. కారణాలేవైనాగానీ ఇతరుల పట్ల ఆకర్షితులవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. వివాహేతర బంధాలు కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి! నిండు సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి!! బంధుమిత్రుల ఆశీస్సులతో అల్లుకున్న పవిత్ర బంధం క్షణిక సుఖాల ప్రకంపనలతో కుప్పకూలుతోంది. వలచినవారి కోసం కట్టుకున్నవారే కాలయములుగా మారడం.. జీవిత భాగస్వామిని అత్యంత క్రూరంగా చంపి.. శవాన్ని ముక్కలు చేయడం, తగలబెట్టేయడం, రాళ్లు కట్టి జలసమాధి చేయడం ఆందోళన కలిగిస్తోంది. కడకంటా ఒకరికొకరు తోడుండాల్సిన దంపతులు.. తాత్కాలిక ఆకర్షణలకు లోనై ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం సామాజిక విలువల పతనానికి అద్దం పడుతోంది.

వివాహేతర సంబంధాల కారణంగా ఒళ్లు గగుర్పొడిచే ఇలాంటి అత్యంత క్రూరమైన హత్యలు గత ఏడాది కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 705 నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలుగు గడ్డపై రోజుకో చోట నమోదవుతున్న ఈ తరహా దారుణహత్యలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న ఘోరాలు సమాజానికి ఒక హెచ్చరికను పంపిస్తున్నాయి. గతంలో భార్యాభర్తల మధ్య గొడవలు వస్తే.. పెద్దలు కూర్చుని పరిష్కరించేవారు. దంపతులు కూడా పెద్దలు చెప్తే విని.. ఓర్పు, సహనంతో వ్యవహరించేవారు. కానీ, ఇటీవలికాలంలో ఓర్పు, సహనం తగ్గి 'ఈగో' మరింత పెరగడం.. భాగస్వామితో గొడవైనప్పుడు సోషల్ మీడియా ద్వారానో, ఇంటి చుట్టుపక్కలో పరిచయమైన పరాయి వ్యక్తుల సాన్నిహిత్యానికి ఆకర్షితులు కావడం పెరుగుతోంది. ఆ తాత్కాలిక వ్యామోహాలు చివరకు హత్యలకు సైతం దారితీస్తున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో (2021 నుంచి 2025 నడుమ) ఈ తరహాలో 2,725 హత్యలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన మొత్తం హత్య కేసుల్లో 20 నుంచి 25? మేర ఈ తరహావే ఉంటున్నాయి.టీవీలు, ఓటీటీలు, సోషల్ మీడియా.. ఇవేవీ లేని కాలంలో భార్యాభర్తల మధ్యే కాదు, కుటుంబంలో అందరి మధ్య అనుబంధాలు, ఆత్మీయతలు ఉండేవి! ఇంటి హాల్లోకి టీవీలు, వాటికి కేబుల్ కనెక్షన్లు వచ్చాక.. ఒకరితో మరొకరు మాట్లాడుకోవడం తగ్గింది. ఆ టీవీలతోపాటు ఫోన్లు సైతం బెడ్‌రూమ్‌లోకీ చొచ్చుకొచ్చాక.. జీవితాల్లోకి సోషల్ మీడియా భూతం ప్రవేశించాక.. ఎవరి లోకం వారిదే అన్నట్టుగా తయారైంది. భార్యాభర్తలు ఒకే మంచం మీద ఉన్నా.. ఇద్దరూ తమ ఫోన్లలో మునిగిపోతున్నారు. మనసు విప్పి మాట్లాడుకునే సమయం లేకపోవడం వల్ల బయటి వ్యక్తుల 'హాయ్'లు, 'గుడ్ మార్నింగ్'లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే లైక్‌లు, కామెంట్‌లు నిజమైన ప్రేమ అని భ్రమపడుతున్నారు. ఆ మాయలో పడి నూరేళ్ల బంధాన్ని కాలరాస్తున్నారు. 60 శాతం వివాహేతర సంబంధాలకు కారణం స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియానే అని తేలుతోంది!సినిమాలు, వెబ్ సిరీ?సలలో విచ్చలవిడి లైంగిక సంబంధాలను ఒక గొప్ప జీవనశైలిగా చూపడం, నేరం చేసి ఎలా తప్పించుకోవాలో విశదీకరించడం బలహీన మనస్తత్వం గలవారిని ప్రభావితం చేస్తోంది. హత్యలను గ్లామరైజ్ చేయడం వల్ల.. తప్పు చేసినా దొరకకుండా ఉండొచ్చనే భ్రమలో చాలా మంది నేరాలకు పాల్పడుతున్నారు. జీవిత భాగస్వామి నచ్చకపోతే.. వేరొకరితో బంధమే కావాలని బలంగా అనిపిస్తే.. విడాకులు తీసుకోవచ్చు. ఒకప్పుడు విడాకులు తీసుకున్నవారిని చిన్నచూపు చూసేవారుగానీ.. ఇటీవలికాలంలో అది అసలు పెద్ద విషయమే కాదన్నట్టుగా పరిస్థితి మారింది. అయినా, ఆ ప్రత్యామ్నాయాన్ని చాలా మంది ఎంచుకోవట్లేదు. వెబ్‌సిరీస్‌ల్లోనో, సినిమాల్లోనో, యూట్యూబ్‌లోనో చూసి హత్యలకు పాల్పడుతున్నారు. అద్భుతమైన టెక్నాలజీ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో హత్య చేసి తప్పించుకోవడం దాదాపు అసాధ్యమనే విషయం కూడా వారికి అర్థం కానంత మత్తులో కూరుకుపోవడమే ఈ హత్యలకు కారణం. గతంలో ఈ తరహా హత్యలు క్షణికావేశంలో జరిగేవి. కానీ, ఇప్పుడు రోజుల తరబడి ప్రణాళికలు రచించి.. సుపారీ సైతం ఇచ్చి కిరాయి హంతకులతో చంపిస్తున్న ఘటనలు 40కి పెరిగాయి! గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే.. పట్టణ ప్రాంతాల్లో ఈ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. హత్యలే కాదు.. తమ వివాహేతర సంబంధం గురించి జీవితభాగస్వామికి/ఇతరులకు తెలిసిపోయిందన్న అనుమానంతో/అవమానంతో, భాగస్వామి చేతిలో మోసపోయామన్న బాధతో ఆత్మహత్య చేసుకుంటున్న వారూ ఉన్నారు. గతంతో పోలిస్తే ఈ తరహా ఆత్మహత్యలు 18? దాకా పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.భార్యాభర్తల్లో ఎవరో ఒకరు వేసే తప్పటడుగు.. వారి పిల్లల పాలిట శాపంగా మారుతోంది. వివాహేతర సంబందాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది అమాయకమైన పిల్లలే. గత ఐదేళ్లలో ఈ తరహా హత్యల వల్ల దాదాపు 2500 మందికి పిల్లలు అనాథలయ్యారని గణాంకాలు చెబుతున్నాయి. 'తల్లిని చంపి తండ్రి (లేదా) తండ్రిని చంపి తల్లి జైలుకు వెళ్తే.. ఆ పిల్లల పరిస్థితి ఏమిటి? ఏం పాపం చేశారని వారికి శిక్ష అనే ఆలోచనే మనసులను కలచివేస్తుంది. అమ్మానాన్నల్లో ఒకరు కాటికి.. మరొకరు జైలుకు వెళ్తే.. ఆ పిల్లల గోడు ఎవరికి వినబడుతుంది? తల్లిదండ్రుల మధ్య గొడవలు, ఒకరిని ఒకరు చంపుకోవడం చూసిన ఆ పసి మనసులు ఎంతగాయపడతాయో కదా! రేపటి పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు.. అనాథలుగా మారి నేరగాళ్ల నీడలో పెరిగితే? పెరిగి పెద్దయ్యాక నేరగాళ్లుగా మారితే.. ఆ తప్పెవరిది?వివాహేతర సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న హత్యల ఉపద్రవం నుంచి బయటపడాలంటే.. మన ఆలోచన తీరు మారాలి. భాగస్వామిపై అనుమానం కలిగితే నిఘా పెట్టడం మానేసి నేరుగా మాట్లాడాలి. మనస్పర్థలు వస్తే.. మూడో వ్యక్తితో కాకుండా భాగస్వామితో చర్చించాలి. సమస్య తీవ్రమైతే కౌన్సెలింగ్‌ను ఆశ్రయించాలి. ఫోన్లను పక్కన పెట్టి.. భాగస్వామితో, పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి. చిన్నతనం నుంచే కుటుంబ వ్యవస్థ పట్ల పిల్లల్లో గౌరవాన్ని పెంచాలి. భాగస్వామి తప్పు చేశారని తెలిసినప్పుడు (లేదా) వారికి బదులుగా వేరొకరు నచ్చినప్పుడు.. చట్టబద్ధంగా విడాకులు తీసుకుని విడిపోయే అవకాశం కూడా ఉంటుంది. హత్య చేసి జీవితాన్ని నాశనం చేసుకోవడం పరిష్కారం కాదు. ఆవేశంలో చేసే హత్యలు జీవితాన్ని జైలు గోడల మధ్య బంధిస్తాయి.. పిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తాయి.

# అమరావతికి చట్టబద్ధత దిశగా అడుగులు..

**విజయవాడ – సూర్య వాస్తవం**



ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికారికంగా రాజధానికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ తుదిదశకు చేరుతోందని సమాచారం. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో అమరావతి రాజధాని అంశంపై కౌంట్‌డౌన్ మొదలైనట్టే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమరావతి కి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సంబంధిత బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ కసరత్తు చేస్తోంది. ముసాయిదా క్యాబినెట్ నోట్ను కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి, న్యాయ వ్యయ శాఖలతో పాటు, నీతి ఆయోగ్లకు పంపి, అభిప్రాయం కోరింది. న్యాయ శాఖ ఇప్పటికే అభిప్రాయం తెలియజేసిందని సమాచారం. ముసాయిదా నోట్పై త్వరగా అభిప్రాయం తెలియజేయాలని మిగతా శాఖలకూ మంత్రిత్వశాఖ సూచించినట్లు తెలిసింది. కేంద్రమంత్రి వర్గం ఆమోదం తర్వాత, న్యాయశాఖ బిల్లు సిద్ధం చేస్తుంది. మళ్లీ దాన్ని క్యాబినెట్ ఆమోదించాక, పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆంధ్ర ప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత రావాలంటే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం లో సవరణలు చేయాల్సి ఉంటుంది. 2014 జూన్ 2 నుంచి పదేళ్ల పాటు హైదరాబాద్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. ఆ గడువు 2024 జూన్ 2తో ముగిసినా, ఇప్పటివరకు ఏపీకి రాజధానిని అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఇప్పుడు కేంద్రం ముందుకు స్పష్టమైన ప్రతిపాదన వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమరావతిని రాజధానిగా గుర్తించాలంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. రాజధాని ఎంపికకు అనుసరించిన విధాన ప్రక్రియతో పాటు, అక్కడ జరుగుతున్న నిర్మాణాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను కూడా ఒక సమగ్ర నివేదిక రూపంలో వివరించింది. అమరావతిని అధికారిక రాజధానిగా ఖరారు చేయాలని కేంద్రాన్ని స్పష్టంగా కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖ పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించిందని తెలుస్తోంది. ఈ అంశంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, న్యాయ శాఖ, వ్యవసాయ శాఖతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా హోంశాఖ సేకరిస్తోందని సమాచారం. అన్ని శాఖల అభిప్రాయాలు వచ్చిన తర్వాత కేంద్ర హోంశాఖ తన తుది ప్రతిపాదనలను కేంద్ర కేబినెట్ ముందు ఉంచనుంది. అక్కడ ఆమోదం లభిస్తే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది. ముందుగా లోక్ సభలో ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడతారు. అక్కడ ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభకు పంపిస్తారు. రెండు సభల్లో ఆమోదం లభించిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేస్తే చట్టబద్ధత పూర్తవుతుంది. ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుంది. ఆ క్షణం నుంచే అమరావతి ఆంధ్ర ప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అధికారిక హోదా పొందుతుంది. రాజధాని ఎప్పటి నుంచి వర్తింపచేయాలి అన్న అంశంపైనా గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 జూన్ 2 నుంచే అమరావతిని ఏపీ రాజధానిగా పరిగణించాలని స్పష్టంగా సూచించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం ప్రక్రియ బడ్జెట్ సమావేశాల్లోనే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తుండటంతో, అమరావతి దశ తిరిగినట్టే అన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. ఇప్పుడు అధికారిక ముద్ర పడితే, అమరావతి పేరు దేశవ్యాప్తంగా మరోసారి బలంగా వినిపించనుంది.

# పవన్‌లో రెండో కోణం

**విజయవాడ – సూర్య వాస్తవం**



తనను నమ్ముకున్న వారి కోసం పవన్ కళ్యాణ్ఎంత దాకైనా ముందుకు వెళ్తారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. ఆయన తీరు ఒకేలా ఉంటుంది. అయితే తాజాగా ఆయన పార్టీ కోసం పని చేసే వారిని గుర్తు పెట్టుకొని మరి కలుస్తున్నారు. డిప్యూటీ సీఎం గానే సాదాసీదాగా వెళ్తూ కలుస్తున్నారు. మొన్నటికి మొన్న ఇప్పటం గ్రామంలో సరస్వతమ్మను కలిశారు. ఇప్పుడు తాజాగా కృష్ణాజిల్లాలోని కృత్తివెన్ను గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త చందు వీర వెంకట వసంత రాయులు కుటుంబాన్ని కలిశారు. వారి కష్టాలను తెలుసుకున్నారు. వారికి కొంత మొత్తంలో ఆర్థిక సాయం చేయడమే కాకుండా.. ప్రభుత్వం తరఫున కూడా భరోసా కల్పించారు. పవన్ చర్యలు ఇప్పుడు ఆకట్టుకుంటు న్నాయి. సొంత పార్టీ శ్రేణులు గుర్తించుకుంటున్నాయి. జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ప్లీనరీ నిర్వహించుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డు తగిలింది. వారికి సరైన వేదిక కూడా దొరకనివ్వలేదు. ఈ క్రమంలో ఇప్పటం గ్రామస్తులు ముందుకు వచ్చి ప్లీనరీ నిర్వహణకు అవసరమైన భూమిని అందించారు. అక్కడ ప్లీనరీ సక్సెస్ అయ్యింది. దానిని మనసులో పెట్టుకొని రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటం గ్రామస్తులను అప్పటి వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో గ్రామస్తులను పరామర్శించారు పవన్. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సరస్వతమ్మ అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్‌ను కలవాలని కోరింది. ఆమె కోరిక మేరకు ఇటీవల పవన్ కళ్యాణ్ ఆ గ్రామానికి వెళ్లారు. సరస్వతమ్మను కలిశారు. తాజాగా కృతివెన్ను గ్రామానికి వెళ్లారు పవన్ కళ్యాణ్. చందు వీర వెంకట వసంత రాజులు అనే వ్యక్తి జనసేనలో చాలా యాక్టివ్‌గా ఉండేవారు. జనసేన అధికారంలోకి రావాలని పూజలు కూడా చేసేవారు. అప్పట్లో ఫేమస్ అయ్యారు కూడా. అయితే ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. జనసేన సభ్యత్వం ఉండడంతో బీమాకు సంబంధించిన పరిహారం దక్కింది. అయితే ఆయనలో అభ్యుదయ భావాలు అధికం. ఆయన చనిపోయినప్పటికీ కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. రాయులు ఆరుగురికి అవయవ దానం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ తానే స్వయంగా ఆ కుటుంబాన్ని పరామర్శిస్తానని చెప్పారు. తన పర్యటనను గోప్యంగా ఉంచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున సాయం కూడా చేశారు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తానని కూడా హామీ ఇచ్చారు. అయితే గోప్యంగా ఉంచినా వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. అయితే పవన్ చర్యలు సామాన్యులను సైతం ఆకట్టుకుంటున్నాయి.

# వేటుకు వేళాయెరా...

**విజయవాడ – సూర్య వాస్తవం**




ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు అనుసరిస్తున్న వ్యూహం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు కారణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. సభకు హాజరు కాకుండా ప్రజాధనాన్ని జీతభత్యాల రూపంలో తీసుకోవడం నైతికంగా తప్పని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే నో వర్క్ – నో పే అనే నినాదాన్ని స్పీకర్ గట్టిగా వినిపిస్తున్నారు. సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకాలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుపుతుండటం చూస్తుంటే, వైసీపీ ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు కనిపిస్తోంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఒక సభ్యుడు వరుసగా 60 పని దినాల పాటు సభాపతి అనుమతి లేకుండా సమావేశాలకు గైర్హాజరైతే, ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటించే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పదేపదే ఈ '60 రోజుల నిబంధన'ను గుర్తు చేయడం వెనుక వ్యూహాత్మక ఆలోచన కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ గడువు ముగిసే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం ద్వారా, ప్రతిపక్షానికి కోలుకోలేని దెబ్బ తీయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సాధారణంగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రజల్లో సానుభూతి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన అనే రెండు అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. సభకు రాకుండా జీతాలు తీసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని, ఓట్లేసిన ప్రజల సమస్యలను సభలో వినిపించకపోవడం రాజ్యాంగ ద్రోహమని ప్రచారం చేయడం ద్వారా ప్రజా వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతోంది. ప్రజల్లో ఈ అంశంపై చర్చ మొదలైతే, అనర్హత వేటును ప్రజలే సమర్థిస్తారనేది ప్రభుత్వ అంచనా. ఎథిక్స్ కమిటీ విచారణ ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోయినా, వారి పేరుతో సంతకాలు ఎలా జరిగాయనే అంశంపై ఫోరెన్సిక్ విచారణకు కూడా వెనుకాడబోమని ప్రభుత్వం సంకేతాలిస్తోంది. ఒకవేళ దొంగ సంతకాలు జరిగినట్లు నిరూపితమైతే, అది కేవలం అనర్హతకే పరిమితం కాకుండా క్రిమినల్ చర్యలకు కూడా దారి తీయవచ్చు. ఇది వైసీపీ ఎమ్మెల్యేలను నైతికంగా ఆత్మరక్షణలో పడేసే అవకాశం ఉంది.వైసీపీ కూడా ఈ పరిణామాలను గమనిస్తూనే ఉంది. ప్రభుత్వం వేటు వేసే వరకు వేచి చూడటం కంటే, వ్యూహాత్మకంగా రాజీనామాలు చేసి మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లడం మేలని ఆ పార్టీలోని కొందరు నేతలు భావిస్తున్నారు. అయితే, అనర్హత వేటు పడితే దాన్ని కోర్టుల్లో సవాలు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ, ప్రజల దృష్టిలో మాత్రం ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.

అందుకే ప్రభుత్వం చాలా తెలివిగా రాజ్యాంగబద్ధత అనే అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక మలుపు కానున్నాయి. స్పీకర్ కార్యాలయం నుండి వెలువడే నిర్ణయాలు రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలను అనివార్యం చేసేలా కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడటానికి సభను వేదికగా చేసుకోని పక్షంలో, రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఉపయోగించి గట్టి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తోంది.

# జగన్ వ్యాఖ్యలు శోచనీయం, హాస్యాస్పదం, ఆక్షేపనీయం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ప్రతీకార రాజకీయాలు ఎలా ఉంటాయో మూడు సంవత్సరాల తర్వాత చంద్రబాబు నాయుడుకి తెలుస్తాయని, ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే శాసనసభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం, శోచనీయం, ఆక్షేపనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ఇప్పటికి కూడా జ్ఞానోదయం కలగకపోవడం గర్హనీయమన్నారు. కక్ష రాజకీయాల వల్లనే గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోరంగా పరాజయం పాలైంది. 150 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయింది. ఇప్పటికే జ్ఞానోదయం కలగ కుండా మళ్ళీ అవే మాటలు మాట్లాడడం కక్ష రాజకీయాలు ఉంటాయని చెప్పడం సెల్ఫ్ గోలు కొట్టుకోవడం తప్ప మరేమీ కాదని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే శాసనసభకు పోతాను, లేకుంటే పోను అని చెప్పడం అవివేకం, అజ్ఞానం అన్నారు. పులివెందుల ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకున్నది ప్రతిపక్ష నేతగా కాదు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే అంటే మెంబర్ అఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.అంటే శాసనసభ్యుడు శాసనసభకు పోయి ప్రజా సమస్యల మీద మాట్లాడం శాసనసభ్యుని బాధ్యత. బాధ్యతను విస్మరించి శాసనసభకుపోను అనడం ప్రజాభిప్రాయాన్ని మన్నించకపోవడం అవుతుంది. ప్రతిపక్ష నేత హోదా రావాలంటే అసెంబ్లీ నియమ నిబంధనలు, సాంప్రదాయాలు ఉన్నాయి. మొత్తం శాసనసభ్యుల సంఖ్యలో 10శాతం, అంతకంటే ఎక్కువగా శాసనసభ్యులు ఉన్న పార్టీకి, ఏ పార్టీ పెద్దదైతే ఆ పార్టీకి ప్రతిపక్ష నేత హోదా దక్కుతుంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల సంఖ్య 175. ఇందులో 10 శాతం అంటే 18 మంది ఉండాలి. వైకాపాకి 11 మంది ఉన్నారు. ఏడు మంది తక్కువ ఉన్నారు.కాబట్టి ప్రతిపక్ష హోదా లేదు.ఇది తెలిసి కూడా అలా మాట్లాడడం మూర్ఖత్వం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పంతల 94 లో కాంగ్రెస్ పార్టీకి 26 మంది ఎమ్మెల్యేలు గెలిచారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 294.అందులో పది శాతం అంటే 29 మంది. 1994 లో కాంగ్రెస్ తరుపున 26 మంది గెలిచారు.ముగ్గురు తక్కువ ఉన్నారు.అందువల్ల ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదు. ఆనాడు పి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ లీడర్గా మాత్రమే ఉన్నారు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదు.

అయినప్పటికీ సమర్థవంతంగా పనిచేసే శభాష్ అనిపించుకున్నారు లోక్సభ సభ్యుల సంఖ్య 543. అందులో 10 శాతం అంటే 54 మంది కావాలి. కాంగ్రెస్ పార్టీకి 2014లో 44 మంది, 2019లో 52 మంది ఎంపీలు గెలిచారు 54 మంది లేరు. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వని కారణంగా జగన్మోహన్ రెడ్డి శాసనసభకు పోలేదు అనుకున్నా మరి మిగతా పదిమంది ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు ఎందుకు పోవడం లేదు? ఇప్పటికైనా జ్ఞానోదయం తెచ్చుకుని జగన్మోహన్ రెడ్డితో సహా ఆ పార్టీకి చెందిన 11 మంది శాసనసభ్యులు అసెంబ్లీకి పోవాలని, కక్ష రాజకీయాలకు ప్రతీకార రాజకీయాలకు స్వస్తి చెప్పాలని తులసి రెడ్డి సూచించారు.

# డోన్ అభివృద్ధి బాటలో మరో కీలక ఘట్టం

## - డ్రైనేజీ సమస్యలను సీసీ రోడ్లును శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి





**డోన్ –సూర్య వాస్తవం:** డోన్ పట్టణంలోని 3వ వార్డు స్వీపర్స్ కాలనీలో రూ.19 లక్షల వ్యయంతో సీసీ కాలువల నిర్మాణ పనులకు శుక్రవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డోన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసు కుంటున్నామని అన్నారు. సీసీ కాలువల నిర్మాణంతో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తొలగి, ప్రజలకు సౌకర్యవంత మైన రవాణా, పరిశుభ్రమైన పరిసరాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్య తకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వసంత పంచమి శుభాకాంక్షలు

## - శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల– సూర్య వాస్తవం :** పవిత్రమైన వసంత పంచమి (శ్రీ పంచమి) శుభ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం, వివేకం, విద్య, సంగీతం, కళలకు ప్రతీకగా నిలిచే ఈ శుభదినం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్థులు, యువత, ప్రజలందరూ జ్ఞానమార్గంలో ముందుకు సాగాలని, సమాజం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

# అందులకు అన్నదానం, పండ్లు పంపిణీ

**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణమ్మ అందులో ఆశ్రమంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77వ జయంతి వేడుకలను జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, వైయస్సార్ చారి ట్రబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి, దేరంగులచంద్రమౌళిలు హాజరై అందులకు మాంసాహారం తో కూడిన అన్నదాన్ని వడ్డించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈసీ గంగిరెడ్డి జయంతి కేకును వారు కట్ చేసి అందులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి లేని లోటు పులివెందులలో కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.





# ప్రజలే మా బలం: వైసీపీ



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అధైర్యానికి తావివ్వ కుండా, ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి పోరాడాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలే తమ బలం అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదేనని స్పష్టం చేశారు.పత్తికొండ పట్టణంలోని గోపాల్ ప్లాజా లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమావేశం ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రీజినల్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, కర్నూల్ జిల్లా పార్లమెంటు పరిశీలకులు మాజీ ఎంపీ బుట్టా రేణుక , వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి , రాష్ట్ర సీఈసి సభ్యులు ఎస్. రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాణం కార్యకర్తలేనని, వారి త్యాగాలు, పోరాటాలే పార్టీకి అసలైన మూలధనమని పేర్కొన్నారు. ప్రతి బూత్లో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా పని చేయాలని, ఇంటింటా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీని ప్రజల మధ్య మరింత బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. అక్రమ కేసులు, బెదిరింపులు, పోలీసు వేధింపులు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్త ఎప్పుడూ తలవంచే అవసరం లేదని, ధైర్యంగా ఎదురుదాడి చేయాలని సూచించారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పార్టీ అగ్రనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తారని, కార్యకర్తల రక్షణే పార్టీ ప్రథమ కర్తవ్యమని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికలు కార్యకర్తల గౌరవం, హక్కుల కోసం జరిగే యుద్ధమని, అందరూ ఏకతాటిపై నిలబడి విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలో పత్తికొండ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# విబి జి రామ్ జీ చట్టం వద్దు

## -మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్నే అమలు పరచాలి

## - కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్ఛార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం :** పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురం మండలం గురుజాలలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి సింహాద్రిపురం మండల పార్టీ అధ్యక్షుడు వైయస్ హర్ష రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాధర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబులతో కలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10శాతం మాత్రమే నిధులు ఇస్తున్నందు వల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు. అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి. అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఈసీ 77వ జయంతి వేడుకలు



**పులివెందుల– సూర్య వాస్తవం :** ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 77వ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణం, పార్నపల్లి రోడ్లోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా వైద్య రంగంలో పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్మరణీయం అన్నారు. అనంతరం మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు జనార్దన్ రెడ్డి, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న నాయకుడు నారా లోకేష్

## - వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** యువగళ రథసారథి, భావితరాలు భవిషత్తు కు బాటలు వేస్తున్న నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అని వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడని కొనియాడారు. విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆధునిక విద్యా విధానాలు, యువతకు ఉపాధి అవకాశాలు, సాంకేతిక రంగ అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. ప్రత్యేకించి తెలుగు యువతను ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అలాగే ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధి అంటే చంద్రబాబు..అవినీతి అంటే జగన్

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి



**పులివెందుల– సూర్య వాస్తవం :** అభివృద్ధి సంక్షేమ పాలన అంటే ఒక చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, అవినీతికి ప్రభుత్వ ధనాన్ని పంచి పెట్టడంలో జగన్మోహన్ రెడ్డి దిట్ట అని వేముల మండల టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న జగన్ ఒక సంవత్సరంన్నర తర్వాత తాను ఆంధ్రరాష్ట్రంలో పాదయాత్ర చేస్తానని, ప్రజల్లో మమేకం అవుతానని, ప్రజా సమస్యలు తెలుసుకుంటానని గోదావరి జిల్లాలో వారి కార్యకర్తలతో చెప్పడం నేను విన్నాను, మీరు విన్నారు. ఈయన పాదయాత్ర చేయాల్సిందే. ఎందుకు చేయాలంటే.. తాను అధికారంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరదాల చాటున, ఎలుక బొక్కలో ఎలుక దాక్కున్నట్టు దాక్కుని, ఐదు సంవత్సరాలు ఏ కార్యకర్తకు గాని ప్రజలకు గాని కని పించలేదు. కాగడా వేసి వెతికినా కనిపించనే కని పించలేదు. అదేవిధంగా తన తండ్రి తర్వాత తండ్రంతటి వాడు తన సొంత చిన్నాన్నను మధ్యరాత్రిలో నిద్రలేపి అత్యంత క్రూరంగా హతమార్చడం.. ఆ విషయాలన్నీ కూడా ఆయన పాదయాత్రలో ప్రస్తావిస్తే మరీ మరీ మంచిది. జగన్ పాదయాత్ర కాదు కదా, తలకిందులుగా పెట్టి యాత్ర చేసినా, కప్ప గంతులు వేసినా, పొర్లు దండాలు పెట్టినా ఇక అధికారంలోకి రావడం అనేది కల్లా,?ఆయన 2019 నుంచి 2024 వరకు ఆయన పరిపాలనా దక్షతను చూసే ప్రజలు 11 సీట్లతో పంగనామాలు పెట్టడం జరిగింది. ఈసారి ఆ రెండు పంగనామాలు కూడా ఉండవు, నిండు సున్నా వస్తుంది. దీనికి వారం ముందు రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి ఆయన మాట్లాడటం జరిగింది. ఆయన హయాంలోనే రాయలసీమను సస్యశ్యామలం చేస్తానంటే ఎన్జీటీ దానికి ఇంజంక్షన్ ఇచ్చింది. మరి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును నిలిపివేశారని చెప్పడం శోచనీయం. గతంలో 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 90శాతం డ్రిప్ ఇరిగేషన్ రాయలసీమకే కాకుండా యావత్ రాష్ట్రానికి ఇచ్చారు. కానీ జగన్ హయాంలో డ్రిప్పును పూర్తిగా రద్దు చేశారు. చంద్రబాబు నాయుడు 2024లో మళ్ళీ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీలకైతే 100శాతం, ఓసీలకైతే 90శాతం డ్రిప్ ఏర్పాటు చేశారు. అమరావతి రాజధానికి 33 వేల ఎకరాలు అవసరమని ఆనాడు అసెంబ్లీలో సన్నాయి నొక్కులు నొక్కిన ఇదే జగన్, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో పోలవరం పనులు 75 శాతం పూర్తయితే, ఈయన 5 శాతం కూడా పూర్తి చేయలేదు. నిజంగా జగన్?కు ధైర్యముంటే, మొనగాడైతే అసెంబ్లీలోకి వెళ్లి ప్రజా సమస్యల పైన చర్చించమనండి. అప్పుడే అతనికి పాదయాత్ర చేసే అర్హత వస్తుంది. ప్రజల చేత ఎన్నిక కాబడి కూడా దేవాలయం లాంటి అసెంబ్లీలోకి మీ 11 మందివెళ్లలేకపోతున్నారంటే మీరు ఎంత పిరికిపందలో అర్థమవుతోంది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్రం వాయువేగంతో ముందుకు పోతా ఉంది. దావోస్ లాంటి ప్రాంతాల్లో మైనస్ 10 డిగ్రీల చలిలో కూడా కోటు వేసుకోకుండా పెట్టుబడుల కోసం చంద్రబాబు , లోకేష్ శ్రమిస్తున్నారు. జగన్ హయాంలో వచ్చిన పరిశ్రమలు ఎన్ని? సున్నా! నీకు 37 కేసులు ఉన్నాయి, నువ్వు జైలుకు పోవడం ఖాయం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుడు జన్మించిన రోజున నీ గురించి మాట్లాడటం నాకే సిగ్గుకరంగా ఉంది. నువ్వు చంద్రబాబు నాయుడి కాలి గోటికి కూడా సమానం కావు. నక్కెక్కడ నాగలోకమెక్కడ ప్రజలు 2019లో చేసిన పొరపాటుకు ప్రాయశ్చిత్తం చేసుకున్నారు. జగన్ రాజకీయ సమాధి ఇక ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజ పాలమిత్రలకు శిక్షణ

## - పాల సేకరణపై పాలమిత్రలకు అవగాహన కల్పించిన శ్రీజ సంస్థ ఉద్యోగులు





**శాంతిపురం– సూర్య వాస్తవం :** మండల పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (ఎఫ్ పిఓ) కార్యాలయంలో శుక్రవారం జైకా ప్రాజెక్ట్ సహకారంతో శ్రీజ పాలమిత్ర సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శాంతిపురం, ఏడవ మైలు పాల శీతలీకరణ ప్రాంతం ఏరియా మేనేజర్ ఏ.లింగారావు పాల మిత్రులను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో ... శ్రీజ పాలమిత్రలు గ్రామస్థాయి నుంచి మహిళా పాల సరఫరా సభ్యులకు, వినియోగదారులకు మధ్య ఒక వారధిలాంటి వారని తెలిపారు. గ్రామస్థాయి మహిళా పాల ఉత్పత్తి దారుల నుంచి పాల సేకరణ జరుగుతుందని అలాగే పాలమిత్రాలు గ్రామస్థాయి పాల సేకరణ కేంద్రంలో ప్రతి ఒక్కరి పాలను పరీక్షించి, నాణ్యత ప్రమాణాల ఆధారంగా ఫ్యాట్ (కొవ్వు శాతం) 3 కు పైన, ఎస్.ఎన్.ఎఫ్ 8కి పైన ఉన్న పాలన మాత్రమే సేకరించాలని సూచించారు. పాల నాణ్యత పెరుగుదలకోసం ఆవులకు నాణ్యమైన శ్రీజ పశు వుల దాణా, మినరల్ మిక్చర్, వాడాలని చెప్పారు. ప్రతిరోజూ ప్రతి షిఫ్ట్ లోనూ పాల సేకరణ తరువాత డేటా వందశాతం జిపిఆర్ఎస్‌లో పంపాలని చెప్పారు. ఏరియా కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఏ.రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ ప్రతి పాలమిత్ర ప్రతిరోజూ పాల సేకరణ తర్వాత వచ్చే ఆర్ఎం ఆర్డి మెసేజ్‌ను తనిఖీ చేసుకోవాలని, పాల సేకరణ సమయంలో ఫిల్టర్ సెట్స్ వాడాలని తెలిపారు. స్వచ్ఛమైన మరియు నాణ్యమైన పాల ఉత్పాదన కోసం పాల సేకరణ కేంద్రంలో మహిళా సభ్యులందరూ పాల సేకరణ కేంద్రానికి సరఫరా చేయడానికి స్టైలిష్ స్టీల్ క్యాన్‌లలో పాలను తీసుకురావాలని సూచించారు.పాలు పిండిన 15 నిమిషాల లోపు పాల సేకరణ కేంద్రానికి పాలు సరఫరా చేయాలని అన్నారు. ఇలా చేయడం ద్వారా ఎంబిఆర్టి పాల నాణ్యత పెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. ఈ శ్రీజ పాలమిత్రల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జైకా (జపాన్ ఇంటర్నేషనల్ కోపరేటివ్ ఏజెన్సీ) సంస్థ సహకారంతో 20 మందికి శ్రీజ డైరీ సంస్థ బ్యాక్ ప్యాక్ బ్యాగ్, శ్రీజ పాలమిత్ర డైరీ, శ్రీజ వాటర్ బాటిల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీజపాల మిత్రలు అందరూ శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు, జైకా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పిఐబి ఎగ్జిక్యూటివ్ ఆలూరి రఘునాథరెడ్డి, సూపర్వైజర్ శివా రెడ్డి, రంజిత్ రెడ్డి పాలమిత్రలు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

## - ప్రిన్సిపల్ నాగేంద్ర



**వేంపల్లె – సూర్య వాస్తవం:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళా విద్యార్థులను సాధికారికత వైపు నడిపించడానికి చేపట్టిన పీఎం ఉష థర్డ్( బి ఎ పి) ప్రోగ్రాం నేడు స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర పేర్కొన్నారు. నాగరిక ప్రపం చంలో మహిళలను తక్కువగా చూడబడడానికి అవకాశం లేదని ,విద్యార్థి దశ నుంచే వారిని వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యం చేకూర్చినట్లైతే సమసమానత్వం ఏర్పడుతుందని ఉద్దేశ్యంతో పిఎం ఉషా ప్రోగ్రామును ప్రభుత్వాలు ప్రారంభించాయనీ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పీఎం ఉషా ప్రోగ్రాము మంజూరు చేసిన కళాశాలలో మా కళాశాల కూడా ఒకటని, దానికి మేము అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామని అని తెలియజేశారు. మహిళా విద్యార్థులకు సరిపడే వృత్తి నైపుణ్య కోర్సుల్లో ఒకటైన టైలరింగ్ కోర్సు శుక్రవారం ప్రారంభించారు. వంద మంది విద్యార్థులు దాదాపు 30 రోజులు కాలం పాటు ఉన్నత విద్యా కమిషన్ రేట్, అమరావతి వారు నియమించిన ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఆధీనంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలియ జేశారు. పీఎం ఉష కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కే. సతీష్ మాట్లాడుతూ ఈ 30 రోజులపాటు ప్రభుత్వం వారు జారీ చేసిన కుట్టుమిషన్ల తో విద్యార్థినీలు సముచితమైన శిక్షణ అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం యాక్సిస్ పాయింట్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో ఒప్పందం కుదుర్చుకొని నాగలక్ష్మి, వాణిలను ఈ 30 రోజులు కాలం పాటు వస్త్రాల కటింగ్, వస్త్రాలు కుట్టుట, వివిధ రకాల వస్త్రాల డిజైనింగ్ మొదలగు విషయాల పట్ల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకొండ గంగాధర్, డాక్టర్ మల్లేశ్వరమ్మలు ప్రసంగించారు. అధ్యాపకులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగలక్ష్మి దేవి ,డాక్టర్ మాధవరావు, పీడీ తేజేంద్ర, రాజారెడ్డి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్ కోర్స్‌కు రిజిస్టర్ చేయించిన 100 మంది విద్యార్థులతో పాటు మిగతావారు కూడా హాజరయ్యారు. ఈ కుట్టు మిషన్ల కార్యక్రమంలో కళాశాల పరిసర ప్రాంతాలకు చెందిన వివాహిత మహిళలు కూడా కోర్సులో రిజిస్టర్ చేసుకోవడం గమనించదగ్గ విషయం తెలియజేశారు.



# రాష్ట్ర అభివృద్ధి - భావితరాల భవిష్యత్తు ఆలోచించే వ్యక్తి నారా లోకేష్

## - టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**పులివెందుల– సూర్య వాస్తవం:** రాష్ట్ర అభివృద్ధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వ్యక్తి నారా లోకేష్ బాబు అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొంటూ, నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా మాట్లాడుతూ విద్య, ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, ప్రజాసేవే ప్రతిక్షణం ఆలోచనగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ బాబు ఆలోచనలు ఉంటాయని, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొని వస్తూనే, విద్యాశాఖ మంత్రిగా విద్యకు టెక్నాలజీని జోడిస్తూ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని, మరోపక్క కార్యకర్తల సంక్షేమ నిధి అని ఏర్పాటు చేసి కార్యకర్తలు అండగా నిలవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి తెలిపారు.

# రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



**పులివెందుల– సూర్య వాస్తవం:** రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. జనవరి 2026 రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా పులివెందులలోని ఏపీ కార్ల నందు వివిధ విభాగాల ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది వ్యవసాయ విద్యార్థులు, ఏపీ కార్ల సిబ్బంది, ఉద్యానవన సిబ్బంది, జనమిక్స్ కార్ల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, పులివెందుల; ట్రాఫిక్ సీఐ హాజీ వలి, ఆర్టీసీ డిఎం ప్రవీణ్ కుమార్; ఉద్యానవన ప్రిన్సిపాల్ నాగరాజు, ఏపీ కార్ల ఏవో డాక్టర్ శివ ప్రసాద్; మరియు వ్యవసాయ ప్రిన్సిపాల్ రమణరావు వంటి ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, మద్యం సేవించి డ్రైవ్ చేయడాన్ని నివారించడం, సీటు బెల్టులు హెల్మెట్లు ధరించడం, అతివేగాన్ని నివారించడం ప్రాముఖ్యతపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాంకేతిక వాహన లోపాలు, డ్రైవర్ లోపాలు, వాతావరణ పరిస్థితుల వల్ల కలిగే వివిధ రకాల ప్రమాదాల గురించి, ప్రమాద రకాలు, నివారణ చర్యల వివరణలతో పాటు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వివరించారు.

# కల్లూరు రామిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వీరపునాయుని పల్లి మండలం, సంగాల పల్లె గ్రామానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఆదర్శ రైతు శ్రీ కల్లూరు రామిరెడ్డి వయోభారంతో, అనారోగ్యంతో శుక్రవారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి సంగాల పల్లెకు పోయి స్వర్గీయ రామిరెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డి అన్న పరమ భాగవతోత్తముడని, ఆధ్యాత్మికవేత్తయని కొనియాడారు. ఆయన మరణం విచారకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు. తులసి రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు నామా వినయ్, చాకలి బాలు శ్రద్ధాంజలి ఘటించారు.

# అల్పాహారం ఏర్పాటు

## - అనాథ వృద్ధుల మధ్య మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను స్థానిక అమ్మ అనాథ వృద్ధా శ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనాథ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అలాగే మంత్రి లోకేష్ బాబుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లంగి భాస్కర్ రెడ్డి, మల్లంగి గోపాల్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, పురుషోత్తంరెడ్డి, మల్లారెడ్డి, ప్రకాష్ ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణతో కూడిన విద్యతోనే మంచి ఉత్తీర్ణత

**- 10వ తరగతి విద్యార్థులకు వీడుకోలు సభ**




**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే మంచి ఉత్తీర్ణత సాధిస్తూ, ఉన్నత స్థానం పొందవచ్చని శ్రీ విశ్వశాంతి విద్యానికేతన్ ఇంగ్లీషు, తెలుగు మీడియం స్కూల్ కరస్పాండెంట్ బొమ్ము కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ విశ్వశాంతి పాఠశాల నందు నిర్వహించిన వసంత పంచమి, పదో తరగతి వీడ్కోలు శుభ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి బద్వేల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ రాజగోపాలరెడ్డి బ్రహ్మంగారిమఠం శ్యామ్ సుందర్ రెడ్డిలు పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రస్తావిస్తూ 2004 సంవత్సరంలో 8వ తరగతి నుండి శ్రీ విశ్వశాంతి విద్యానికేతన్ పాఠశాలను ప్రారంభించినట్టు వారు తెలిపారు. అప్పటి నుండి పరిసర ప్రాంతాల మారుమూల గ్రామీణ పేద విద్యార్థుల కొరకు నాణ్యమైన విద్యను ఎంతోమందికి అందిస్తూ ప్రయోజకులుగా తీర్చిన దిద్దిన ఘనత కరస్పాండెంట్ కృష్ణారెడ్డికి సాధ్యపడుతుందన్నారు. అకుంఠిత దీక్షతో నిపుణులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎల్కేజీ మొదలుకొని 10వ తరగతి వరకు సుమారు 500 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్రమశిక్షణే మొదటి ప్రాధాన్యతగా భావిస్తూ విద్యను బోధిస్తున్నట్లు వారు కొనియాడారు. పాఠశాలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సహకారం కూడా ఎంతో ఉందని పేర్కొన్నారు. పండుగ వాతావరణం లాగా నిర్వహించిన వీడ్కోలు సభ, వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా పిల్లల తల్లిదండ్రు లతో నిండు పోయింది. ముందుగా సరస్వతి పూజ నిర్వహించి, చిన్న పిల్లలకు అక్షరభ్యాసం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హాయ్ బాబు తమ పాఠశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు ప్రస్తుతం ఎంబిబిఎస్ డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ సివిల్స్ లో కూడా ర్యాంకు సాధించిన దాఖలాలు ఉన్నాయని చదువులో వెనుకబడి ఉన్న వారికి ప్రత్యేక శ్రద్ధతో మంచి మార్కులు సాధించే విద్యనందిస్తూ పాఠశాల కృషి చేస్తుందని, తమ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు విద్యా ర్థుల పట్ల శ్రద్ధ తీసుకుంటు న్నారన్నారు. అనంతరం తరగతి వారీగా విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు. కరస్పాండెంట్ కృష్ణారెడ్డి దంపతులను శాలువా పూలమాలతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తమ సొంత బిడ్డలు లాగా భావిస్తూ విద్యను అందిస్తున్నామన్నారు. పదో తరగతి వీడుకోలు సభకు వచ్చిన పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనారిటీ బాలికలకు ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాలి

**- సీఎంను కోరిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం- సూర్య వాస్తవం:** రాయదుర్గంలో ముస్లిం మైనారిటీ బాలికల కోసం ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన ముఖ్యమంత్రిని కలసి వివిధ అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వివరించారు. వారిలో చాలామంది పేదరికంలో మగ్గుతున్నందున బాలికలు చదువుల్లో వెనకబడిపోతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో మైనారిటీ బాలికల కోసం ప్రత్యేక ఆశ్రమ ప్రార్ధశాల ఏర్పాటు చేయాలని 2014-19 మధ్యకాలంలోనే తాను కోరిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ముస్లిం మైనార్టీల పరిస్థితినీ దృష్టిలో ఉంచుకొని మైనార్టీ బాలికల కోసం జన వికాస్ పథకం కింద ప్రత్యేక ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాల్సిందిగా విన్నవించారు.

రాయదుర్గం నుండి కర్ణాటకకు వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. కర్ణాటకకు అత్యంత చేరువలో రాయదుర్గం ప్రాంతం ఉందని వివరించారు. కనేకల్, బొమ్మన హాల్, డి హీరేహాల్ మండ లాలు బళ్లారికి అతి చేరువలో ఉన్నాయని తెలియజేశారు. రాయదుర్గం నుండి బళ్లారికి 60 కిలోమీటర్ల దూరం ఉండగా, అందులో 48 కిలోమీటర్లు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు, 12 కిలోమీటర్లు కర్ణాటక వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. రాయదుర్గం నుండి వివిధ మార్గాల్లో 18 పల్లె వెలుగు సర్వీసులు బళ్లారికి వెళ్తున్నా, అంతర్రాష్ట్ర సర్వీసుల దృష్ట్యా వాటిలో మహిళలకు ఉచిత ప్రయా ణం అనుమతించడం లేదని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు వరకైనా ఉచిత ప్రయాణానికి మహిళలకు అవకాశం కల్పించాలన్నారు. అలాగే మురిడి -నేమకల్లు పవిత్ర పుణ్యక్షేత్రాల మధ్య తాను ప్రారంభించిన బస్సును రద్దు చేశారని, దాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

# ఓటర్లలో చైతన్యంతోనే ప్రజాస్వామ్యానికి ఊపిరి

**- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ**



**అనంతపురం - సూర్య వాస్తవం:** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ఓటు వజ్రాయుధంతో సమానమని ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ఓటర్లలో చైతన్యం వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఊపిరి పోసుకుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా ముందస్తుగా ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మనకు లభించిన గొప్ప అధికారం ఓటు హక్కు అన్నారు. మన దేశాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని కోరారు. 'నేటి ఓటు - రేపటి మన భవిష్యత్తు' అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివశంకర్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిబ్యాల యువత రక్తదానం

**- ప్రశంస పత్రాలు అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని మండిపల్లి టిడిపి కార్యాలయంలో సిబ్యాల గ్రామ యువత మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో ఈ రక్తదాన కార్యక్రమానికి సిబ్యాల గ్రామం నుంచి టిడిపి నాయకులు గంగిరెడ్డి, సురేందర్ రెడ్డి, విజయకుమార్ రాజు, నరసింహులు, పుల్లారెడ్డి, నవాబ్ జాన్, ఈశ్వరయ్య, జయరామరాజు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కా రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అందజేశారు.

# రీసర్వే పనులను వేగవంతం చేయాలి

**- ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**- గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్..**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** రీసర్వే పనులను వేగవంతం చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుత్తి మండలం ఊబిచర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే పథకం కింద చేపట్టిన రీసర్వే పనులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊబిచర్ల గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఊబిచర్లలో 4,966 ఎకరాల భూమి ఉండగా, పట్టా భూమి 2,730 ఎకరాలు ఉండగా, మిగతాది ప్రభుత్వ భూమిగా ఉంది. ఇందులో భాగంగా రీసర్వే పనులను పరిశీలించి గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులు జారీ చేశారా అంటూ ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా చేయగా, నోటీసులు జారీ చేయడం జరిగిందని రైతులు తెలియజేశారు. ఇందులో భాగంగా పలువురి రైతుల పొజిషన్ తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో సర్వేనెంబర్ 56ను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లేవనెత్తిన సందేహాలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పనులను సజావుగా నిర్వహించేందుకు రైతులంతా తగిన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ కోరారు. గ్రామ సర్వేయర్లు సజావుగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో వెరై్టజేషన్, వ్యాలిడేషన్ ను ఏ విధంగా చేస్తున్నారో కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లనాయక్, తహసీల్దార్ పుణ్యవతి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ల టీం, రైతులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థిని చితకబాదిన కేసులో డీఈవో స్పందనకి కృతజ్ఞతలు

**- ఎమ్మార్పీఎస్ నేత నాగేశ్వరరావు**

**వేముల- సూర్య వాస్తవం :** వేముల మండల కేంద్రంలోని వేముల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఒక దళితవిద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి. కొవ్వూరు కార్తీక్ 8వ తరగతి విద్యార్థిని డ్రిప్ పైపుతో అతి దారుణంగా కొట్టడం జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త కొమ్ము నాగేశ్వరరావు కడప డి ఈ ఓ తో మాట్లాడటం జరిగింది, కడప డి ఈ ఓ ప్రొద్దుటూరు డిప్యూటీ ఈఓ ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా నియమించామని విచారణ ను పారదర్శకంగా చేసి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని తెలిపారు. వెంటనే స్పందించిన డీఈవోకి ఎమ్మార్పీఎస్ నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. నేరం రుజువుయితే సంబంధిత వారిపైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాయచోటిలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం

**- ద్విచక్ర వాహన ర్యాలీని విజయవంతం చేయండి**

**- జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం - 2026 కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉదయం 9.30 గంటలకు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీని అన్నమయ్య జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా రవాణా అధికారి కే. ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ద్విచక్ర వాహన ర్యాలీ శివాలయం జంక్షన్ (చెక్‌పోస్ట్ సర్కిల్) నుండి ప్రారంభమై బంగ్లా జంక్షన్ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి రాయచోటి డిఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. రాయచోటి పట్టణానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై, విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

# శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

**- విద్యార్థులు గైర్హాజరుపై హెడ్మాస్టర్‌కు మందలింపు**

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ గోవిందమాంబ బాలికల పాఠశా లను శుక్రవారం బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల గైర్హాజరుపై హెడ్ మాస్టర్‌తో చర్చించారు. పాఠశాల ప్రారంభమై వారం గడచినా కూడా విద్యార్థినులు హాజరు కాకపోవడంపై ఆయన ప్రధానోపాధ్యాయురాలిని మందలించడం జరిగింది. తక్షణమే విద్యార్థిని వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వెంటనే వారి పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెడ్మాస్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓలు 1,2 పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బ్రహ్మయ్య, శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాల భద్రతే లక్ష్యం....!

- జిల్లా అంతటా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు
- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు...
- జిల్లా ఎస్పీ పి.జగదీష్




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ హెచ్చరించారు. అయన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా... అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు మరియు మండల కేంద్రాలలో అర్ధరాత్రి వరకు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పాల్గొని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వాహనదారులను తనిఖీ చేశారు. బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు.



**మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు**

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్రమైన పరిణామాలు ఎదురవుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు.

దీనివల్ల వాహనదారుడితో పాటు సాటి ప్రయాణీకుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. అలాగే ఇలాంటి నేరాలకు పాల్పడితే భారీ జరిమానాలు, జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో...ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఇటువంటి డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేపట్టాలని... పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

# పందుల రాజ్యం.. అధికారుల మౌనం!

- చిన్నారులపై దాడులు, రోడ్లపై భయంకర పరిస్థితులు
- ప్రమాదాల బాటలో ద్విచక్ర వాహనదారులు
- ఫిర్యాదులకే పరిమితమైన చర్యలు




**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణం పందుల స్వైర విహారానికి అడ్డాగా మారింది. ప్రధాన రహదారులు, నివాస వీధుల్లో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చేతిలో కర్ర లేకుండా రోడ్డుపైకి అడుగు పెట్టలేని దుస్థితి నెలకొనగా, అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న పిల్లలు రోడ్డెక్కితే పందులు వెంటపడి కరుస్తూ దాడులకు దిగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, అంగన్?వాడీ కేంద్రాల పరిసరాల్లోనూ పందుల సంచారం కొనసాగుతుండటంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో పేరుకుపోయిన మురుగునీటిలో పందులు తిరగడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, దోమల పెరుగుదలతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పందులు ఇళ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్లడం, గాయపరచడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయని వాపోతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు పందులను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికే పలు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. కోతులు, వీధి కుక్కల బెడదతో సతమతమవుతున్న పట్టణవాసులకు ఇప్పుడు పందుల గోల మరో శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై పలుమార్లు పురపాలక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పష్టమైన చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఇకనైనా స్పందించి పందుల బెడద నుంచి పట్టణ ప్రజలను విముక్తి చేయాలని, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని నాయుడుపేట వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్.ఆర్.కే.ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అక్షరాభ్యాసం



**అనంతపురం - సూర్య వాస్తవం:** అనంతపురం వికాస్ నగర్ లోని ఎస్.ఆర్.కే.ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి శుభ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో సంప్రదాయ పద్ధతిలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల తొలి విద్యా అడుగులకు ఈ కార్యక్రమం శుభారంభంగా నిలిచింది. పిల్లలతో పాటు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు. చిన్న వయస్సులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# జిల్లా జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీ సభ్యులను నియమించిన ప్రభుత్వం




**శ్రీ సత్య సాయి బ్యూరో- సూర్య వాస్తవం:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నూతన అక్రిడిటేషన్ జిల్లాల కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఎంపిక చేస్తూ జీవోను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా నుంచి 11 మందిని అక్రిడీటేషన్ కమిటీ సభ్యులుగా నియమించింది. అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రెండు సంవత్సరాలు పాటు మెంబర్లుగా కొనసాగుతారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది.

**కమిటీ సభ్యుల వివరాలు..**

పుల్లయ్య, ఎద్దుల సంతోష్ రెడ్డి, కొప్పెర్ల వెంకటసుబ్బయ్య, వి శివప్ప, జి. చక్రపాణి(పుట్టపర్తి సమాచార్), ఎం శ్రీనివాసులు, సి. శంకరప్ప (ఆంధ్రజ్యోతి), వి శివకుమార్ (మహా న్యూస్), ఎం గోవర్ధన్ రెడి, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి బి సాయికుమార్ (టీవీ5, ఎల్. శివరామకృష్ణ, పోటోగ్రాఫర్ల అసోసియేషన్ నుంచి ఎం వెంకటరమణను ప్రభుత్వం జర్నలిస్టుల అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 737, 736,లో ప్రభుత్వ గుట్టను ఆక్రమించుకొని చదును చేశారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు శ్రీనివాసులు చరవాణి ద్వారా లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తాసిల్దార్ క్రాంతి కుమార్ చదును చేసిన గుట్టను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ భూ కబ్జాదారుల ఆక్రమించుకున్న భూములను తక్షణం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కె ఓబులేష్, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు కె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థల పరిశీలన

-అర్హులకు ఇంటి పట్టాల మంజూరుకు కీలక ముందడుగు.



**కణేకల్లు - సూర్య వాస్తవం :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి కణేకల్లు గ్రామంలో శుక్రవారం అధికారిక పరిశీలన జరిగింది. కణేకల్లు గ్రామ సర్వే నంబర్లు 40 మరియు 41లోని ప్రభుత్వ భూభాగాన్ని తహశీల్దార్ బ్రహ్మయ్య స్వయంగా పరిశీలించారు.పరిశీలనలో భూభాగం స్థితి, దాని సరైనత, మొత్తం విస్తీర్ణం వంటి అంశాలను తహశీల్దార్ పరిశీలించారు. అలాగే, భూభాగాల క్రమం, రికార్డులు, మరియు లబ్ధిదారుల కేటాయింపు ప్రక్రియపై గ్రామ రెవెన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్రప్ప, మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు సమాచారం అందించారు. పరిశీలనలో టీడీపీ నాయకులు ఆనంద్ రాజు, లాలెప్ప, బీటీ రమేష్ కూడా పాల్గొని, అర్హులైన కుటుంబాలకు భవన హక్కులు కల్పించే ప్రయత్నానికి మద్దతు వ్యక్తం చేశారు.తహశీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ, భూభాగంపై తక్షణమే కొలతలు వేయించి, అందుబాటులో ఉన్న మొత్తం విస్తీర్ణాన్ని నిర్ణయిస్తామని తెలిపారు. కొలతల ఆధారంగా వివరణ నివేదికను పై అధికారులు కు సమర్పించి, తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఆయన ఈ ప్రక్రియ పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని, లబ్ధిదారుల హితాన్ని పూర్వకంగా కాపాడుతారని తెలిపారు.ఈ కార్యక్రమం కణేకల్లు గ్రామంలో భూసమస్యలు లేకుండా, అనేక భూమి లేని కుటుంబాలకు ఇంటి హక్కులు కల్పించడానికి కీలకమైన అడుగు అని అధికారులు తెలిపారు.




# బడుగుల ఆశాజ్యోతి అజాద్ హింద్ పౌజ్ సుభాష్ చంద్రబోస్

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** బడుగుల ఆశాజ్యోతి అజాద్ హింద్ పౌజ్ సుభాష్ చంద్రబోస్ అని ప్రిన్సిపాల్ వరాల రమేష్ పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నాయకత్వంలో ఒక ఇండియన్ సైన్యంతో ఏర్పాటు చేసి బ్రిటిష్ వాళ్ళని ఏరి పారేయడానికి జర్మనీ హిట్లర్ తో చేతులు కలిపి తర్వాతే జపాన్ వాళ్లతో చేతులు కలిపి అజాద్ హింద్ ఏర్పాటు చేసిన ఘనత సుభాష్ చంద్రబోస్ దే అన్నారు.బ్రిటిష్ వారిని తరిమి కొట్టి సింగపూర్లో భారత జెండాను ఎగరవేసిన ఘనత ఆయనదే అన్నారు. బ్రిటిష్ వారి నాయకత్వాన్ని కుప్పకూలిచిన స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఇప్పటికి కూడా ఆయన చరిత్ర మిస్టరీగానే నిలిచిపోయిందని ఆయన బ్రతికే ఉన్నాడని అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను అరికట్టడం, రోడ్డు భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం వంటి అంశాలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.



# రాయదుర్గం అభివృద్ధి నా ముఖ్య లక్ష్యం..

- కొత్తగా మూడు విద్యుత్ సబ్ స్టేషన్లు
- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు మంత్రి హామీ.



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** రాయదుర్గం నియోజకవర్గానికి కొత్తగా మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను శుక్రవారం కలసి వినతిపత్రం సమర్పించినట్లు కాలవ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలియచేశారు. రాయ దుర్గం వినియోగదారులు నిరంతర తక్కువ వోల్టేజ్ సమస్యను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వాటితో పాటు విద్యుత్ అంతరాయాలను తరచుగా ఎదుర్కోవాల్సి వస్తున్నట్లు తెలియజేశారు. వ్యవసాయ, గృహ అవసరాల పెరుగుదల కారణంగా ప్రస్తుతం ఉన్న 33/11 కేవీ సబ్?స్టేషన్లు అధిక లోడుతో పనిచేస్తున్నాయనీ పేర్కొన్నారు. దీనివల్ల ముఖ్యంగా రైతులు తక్కువ వోల్టేజ్ సమస్యతో తీవ్రంగా నష్టపోతు న్నారని, రాబోయే వేసవిలో మరింత పెరగనున్న వ్యవసాయ లోడును దృష్టిలో ఉంచుకుంటే, తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం అధిక లోడ్లు పొడవైన 33 కేవీ ఫీడర్ల కారణంగా అనేక సబ్‌స్టేషన్లలో రైతులకు రోజుకు 9 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా అందించలేక పోతున్నట్లు వెల్ల డించారు. ప్రస్తుతం ఉన్న 132/33 కేవీ రాయదుర్గం, 132/33 కేవీ ఒబులాపురం సబ్?స్టేషన్లు పూర్తిగా అధిక లోడుతో పని చేస్తుండ టంతో తరచుగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడి, రైతుల జీవనాధారం దెబ్బతింటోందని పేర్కొన్నారు. రాయదుర్గం, కనేకల్, బొమ్మన హాల్ మండలాలలో నిర్వహించిన ప్రజా దర్బార్లలో అనేక మంది రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించడమైనదని వివరించారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే నియోజవర్గం లో ఏడు సబ్ స్టేషన్ల నిర్మించాలని కోరారు. అయితే తొలి విడతగా మూడింటిని మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు. గతంలో తన విన్నపం మేరకు నియోజకవర్గానికి 600 ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయటంతో రైతులకు చాలా ప్రయోజనం చేకూరిందని కాలవ గుర్తు చేశారు. కొత్తగా మరికొంత మంది రైతులు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కోసం వేచిచూస్తు న్నందున అదనంగా మరో 600 ట్రాన్స్ ఫార్మర్లను కేటాయించాలని విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, దశల వారీగా ట్రాన్స్‌ఫార్మర్లను రాయదుర్గానికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



## సరస్వతి విద్యామందిరం నూతన భవనాల ప్రారంభోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి– సూర్య వాస్తవం:** పామిడి పట్టణం శ్రీ సరస్వతి విద్యా మందిరం నిట్టూరు నిలయం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,ఆయన తనయుడు యువ నేత పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాఠశాల భవనానికి శిలాఫలకాన్ని మరియు రిబ్బన్ కట్ చేసి పాఠశాల భవనాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పామిడి పట్టణంలో శ్రీ సరస్వతి విద్యా మందిరం నిట్టూరు నిలయం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ పాఠశాలకు ఎంతోమంది దాతలు, ఎంతోమంది విరాళాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే తను వంతుగా రెండు లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని అలాగే గుమ్మనూరు ఈశ్వర్ కూడా పాఠశాల ఆవరణలో డ్రైనేజీ కాలువ, రోడ్డు సరిగా లేవు అని తెలిపిన 15 రోజుల్లో పాఠశాల ముందు సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయడం చాలా సంతోషించిదగ్గ విషయం. ఈ సందర్భంగా ఏ కార్యానికైనా తమ మా కుటుంబం ముందుండి అండగా నిలబడు తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఇప్పటివరకు తాము ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నామని ఇదివరకు తాము చెప్పుకోలేకపోయామని ఇప్పుడు చెప్పాల్సిన సందర్భం వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రంగోత్సవంలో అన్నమయ్య జిల్లా విద్యార్థుల ప్రతిభ

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** విజయవాడలోని మురళి రిసార్ట్స్‌లో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి రంగోత్సవంలో అన్నమయ్య జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని రంగోత్సవం జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థినిలు హిమజ, తులసి, ఝాన్సీ, మేనకలు ముగ్గుల పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం గర్వంగా ఉందన్నారు. రాయచోటి మండలం కొత్తపేట రామాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని నందిని హ్యాండ్ రైటింగ్ (చేతి వ్రాత) పోటీలో రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం సాధించడం జరిగిందన్నారు. పాఠశాల విద్య జాయింట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, సమగ్ర శిక్ష అధికారిని కల్పన చేతుల మీదుగా ఈ విద్యార్థులు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను పొందడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా విద్యార్థులకు, వారి విజయానికి తోడ్పడిన గైడ్ టీచర్లు రవి శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మేరీ నిర్మల లకు అభినందనలు తెలియజేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.




## కాలువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహణ

- కాలవ భరత్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**రాయదుర్గం– సూర్య వాస్తవం :** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని రాయదుర్గం పట్టణంలో శుక్రవారం కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వ హించారు. ప్రజారోగ్యం, క్రీడలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ప్రారంభమై, లక్ష్మీబజార్, వినాయక సర్కిల్ మీదుగా సీతా రామంజనేయ కళ్యాణ మండపం వరకు కొనసాగింది. కార్యక్రమంలో కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులు 800 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 మందికి బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక బళ్లారి రోడ్ లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో విద్యార్థులచే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు విద్యా రంగాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకుంటున్న చర్యలు, విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలపై విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి అవకాశం కల్పించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో 48 పాఠశాలకు గాను మొత్తం 180 మంది ప్రాజెక్టులు ప్రదర్శించారు. అందులో మొత్తం 30 మందికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో ప్రేరణ, ఆశావహ దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడిందని కాలవ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం, టశీకశాల హనుమంతు, అగ్రహారం కిరణ్, వేణు, ఇనాయత్ పాల్గొన్నారు.

## మామిడిలో పూత దశలోనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** మామిడి తోటల్లో పూత దశలోనే సస్య రక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చు అని ఉద్యానవన శాఖ అధికారి సింధూరి పేర్కొన్నారు. శుక్రవారం దప్పేపల్లి పంచాయతీలోని డి.రామాపురం వేములవాండ్లపల్లి రెడ్డివారిపల్లి మేడిమాకుల గుంత గ్రామాలలోని మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూత మొగ్గ దశలోనే తేనె బంక పురుగు ఆశించే అవకాశాలు ఉన్నాయని వీటిపైన రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. తేనెమంచు పురుగు లేత చిగురు నుండి రసం పిలుస్తుందని దీని నివారణకు వేప నూనె పిచికారి చేయాలన్నారు. రసాయనిక మందులు అయితే బుప్రో ఫిజిన్ పిచికారి చేయాలన్నారు. వీలైనంతవరకు పురుగు మందులను పూత ఎక్కువగా ఉన్నప్పుడే పిచికారి చేసి వాటిని దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలక ప్రభుత్వాలు

- ఏఐటీయూసీ నాయకులు




**వేంపల్లె – సూర్య వాస్తవం :** కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను హరించేందుకు కార్పొరేట్లకు మేలు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికవర్గం దశాబ్దాలుగా అశేష త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టి వారి ప్రయోజనాల కోసం పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులు కాలరాస్తూ 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులకు నష్టం చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను మార్పు చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. కనీస వేతన చట్ట ప్రకారం ప్రతి ఐదేళ్లకు పెంచాల్సిన కనీస వేతనం పెంచడం మానేశాయని, ఇప్పటికి మూడుసార్లు పెరగాల్సిన జీతాన్ని కార్మికులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అంగన్వాడీ ఆశ తదితర ప్రభుత్వ స్కీమ్ వర్కర్లు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస?, గ్రాట్యుటీ తదితర సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. జనవరి 25వ తేదీన పులివెందుల నియోజవర్గ జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భువన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, బాలాజీ శ్రీను, వెంకటసుబ్బయ్య, బాబా ఫక్రుద్దీన్, త్రిబుల్ ఐటీ సెక్యూరిటీ యూనియన్ నాయకులు ప్రసాదు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసాలు, దేశభక్తికి ప్రతీక నేతాజీ

- డైట్‌లో ఘనంగా పరాక్రమ్ దివస్
- డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** అసమాన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తికి ప్రతీక నేతాజీ చంద్రబోస్ అని డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం డైట్ ప్రాంగణంలో నేతాజీ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన దేశసేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అసమాన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర్య పోరాటానికి నూతన దిశను చూపిందని తెలిపారు. "నువ్వు నాకు రక్తం ఇవ్వు గీ నేను నీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే ఆయన నినాదం దేశభక్తిని రగిలించిన మహా సందేశంగా చరిత్రలో నిలిచిందన్నారు. పరాక్రమ్ దివస్ ఉద్దేశ్యం యువతలో దేశభక్తి భావనను పెంపొందించడం ధైర్యం, త్యాగం విలువలను గుర్తు చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి షష్ఠి పూజలు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లె పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి షష్ఠి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం,మంత్రాపుష్పం,నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయంలో వెలసిన సరస్వతీ దేవి వసంత పంచమి పూజలు,గణపతి పూజ, నవగ్రహ పూజ, తదితర విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. శనివారం షష్ఠి పురస్కరించుకుని స్వామి అమ్మవార్లను వెండి కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.పట్టణ పురవీధుల్లో స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించనున్నారు. గ్రామో త్సవంలో మంగళ వాయిద్యాలు, కోలాటం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, వేంపల్లె ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**వేంపల్లె – సూర్య వాస్తవం**
రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు ఎద్దుల కొండ్రాయుడు, వెంకటస్వామి, ఫయాజ్, జబిబుల్లా, దక్కారమేష్, పీరా, మల్లికార్జున, తకాల షరీఫ్, మారుతి, పూలబక్షు,తదితరులు పాల్గొన్నారు.

**ఆదోనిలో...** ఆదోని పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ



మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం మెగా రక్తదానం శిబిరం మరియు ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3,000 మంది పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బి.టి.నాయుడు ఆదోని నియోజకవర్గ అబ్జర్వర్/ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు హాజరయ్యారు. మొదట గా నందమూరి తారక రామారావు గారి విగ్రహమునకు పూలమాల వేసిన తరువాత రక్తదానం కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసిన అనంతరం లోకేష్ కటౌట్ డ్రోన్ ద్వారా పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, తెలుగుదేశం యువ నాయకులు భూపాల్ చౌదరి,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ,యువ నాయకులు మారుతి నాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఆదోని మార్కెట్ యార్డు చైర్మన్ జింతే శారద,టిడిపి రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వేంకటేష్ చౌదరి మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గుత్తిలో...** గుత్తి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ



మంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజక వర్గం శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం,తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచా ర్జ యువనేత గుమ్మనూరు ఈ శ్వర్ ముందుగా గుత్తి పట్టణం ఆర్ అండ్ బి బంగ్లా నుంచి ఎ న్టీఆర్ సర్కిల్ కు బైక్ ర్యాలీ గా వెళ్లి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అనంతపురం రోడ్ లో ఉండే టి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ గా వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆ ఫీస్ నందు కేక్ కటింగ్ చేసినా అనంతరం ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం ఈరోజు జ న్మదిన వేడుకలు జరుపుకుం టున్నటువంటి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనం తరం ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ యువ గళం రథసారథి నారా లోకేష్ అన్న కి ముందుగా హృదయపూర్వ క జన్మదిన శు భాకాంక్షలు తెలి పారు అనంతరం ఈశ్వర్ మా ట్లాడుతూ నారా లోకేష్ అన్న విద్యాశాఖ మంత్రి అయిన త ర్వాత విద్యలో అనేక మార్పు లు తీసుకురావడం జరిగినది. గవర్నమెంట్ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంలో సంఘ బియ్యాన్ని ప్రవేశపెట్టా రు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని కి ఐటీ శాఖ మంత్రి అయిన త ర్వాత మన రాష్ట్రానికి విదేశా ల నుంచి అనేక కంపెనీలను తీసుకు రావడం మన రాష్ట్రా న్ని అభివృద్ధి బాటలో నడిపి స్తున్న నాయ కుడు యువ కెర టం నారా లోకేష్ అన్న 43వ జన్మదిన వేడుకలు నేను పా ల్గొనడం చాలా సంతోషకరం గా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూ టమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది.

**గుంతకల్‌లో...** గుంతకల్లు పట్టణం శుక్రవారం రాష్ట్ర ఐటి, విద్య శాఖ మాత్యులు,తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు మాజీ శాసన



సభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్ తన క్యాంపు కార్యాలయం నందు యువనేతలు పవన్ గౌడ్, అనిల్ గౌడ్ టిడిపి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు రాబోయే రోజుల్లో లోకేష్ వారి నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్ని మెరుగైన అవకాశాలను అందించాలని,ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మనసారా ఆ భగవంతుడుని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం పలువురు ముఖ్యనేతలు, తెలుగుమహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు...

**కర్నూల్‌లో...** ఆత్మకూరు పట్టణం నందు జాతీయ బీసీ సంక్షేమ



సంఘం ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీ జరగబోవు హాలో బిసి చలో అమరావతి కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వెంకట స్వామి గౌడ్ ఎన్ వీరన్న ఎన్ వెంకటేశ్వర్లు ఈ వెంకటరమణ శ్రీహరి పెద్ద నరసింహారావు గోవిందు లింగస్వామి రాముడు చంద్రశేఖర్ రామ్ రమణయ్య చిన్న మహేష్ రవికుమార్ బాలు మొదలైన బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మరియు బీసీ నాయకులు మాట్లాడుతూ:- బీసీలకి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్?.బీసీలకు పుట్టినిల్లు టిడిపి. బీసీలకు న్యాయం టిడిపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ లకి రిజర్వేషన్? కల్పించింది టిడిపి. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఒక్క టిడిపి మాత్రమే. ఆదరణ పథకం అమలు చేసింది మన టీడీపీ ప్రభుత్వం. కీలకమైన పదవులు బీసీలకి ఇచ్చింది టిడిపి. టిడిపి హయాంలో కట్టిన కమ్యూనిటీ భవనాలు పూర్తి చెయ్యలేని చెత్త ప్రభుత్వం జగన్? ది. జగన్? చేనేత కార్మికులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసాడు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, 2024-25 బడ్జెట్?లో ?39,007 కోట్లను కేటాయించింది. స్వయం ఉపాధి రుణాలు, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం, ఆర్?బీసీలకు ఆర్థిక సహాయం, మరియు ఉచిత ఇసుక వంటి పథకాలు అమలు చేస్తోంది. అలాగే, టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి ?5 లక్షల ప్రమాద బీమా మరియు విద్య, వైద్య సహాయం కల్పిస్తోంది. బీసీల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం ఉపాధి రుణాలు మరియు సబ్సిడీలను ప్రభుత్వం అందజేస్తోంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమానికి భారీగా ?39,007 కోట్లు కేటాయించారు.టీడీపీ సభ్యత్వ బీమా: ?100 తో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి ?5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. బీసీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పించడం. బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తానని పాదయాత్రలో మాట ఇచ్చిన లోకేష్ బాబు గారు ఆ మాటను నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

**పులివెందులలో..** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్



జన్మదిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడని కొనియాడారు. విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆధునిక విద్యా విధానాలు, యువతకు ఉపాధి అవకాశాలు, సాంకేతిక రంగ అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు.ప్రత్యేకించి తెలుగు యువతను ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అలాగే ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో యువ నాయకులు గోకుల్ రెడ్డి తుగుట్ల సిద్ధారెడ్డి, వల్లెపు వెంకట శివ శ్యాం కుమార్, షేక్ ఫయాజ్, రియాజ్, మా భాష, షఫీ, కొమెర, రామాంజనేయులు, బాబు, మనోహర్, గండి పలవర్ధన్, శీను, తెలుగుదేశ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

**లక్కిరెడ్డిపల్లిలో...** విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



జన్మదినంను పురస్కరించుకుని శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస?ండి షఫీ నాయక్ ఆధ్వర్యంలో 30 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రక్తదానం ఇచ్చిన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు పకీరయ్య ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

**బ్రహ్మంగారిమఠంలో..**



మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్ను పల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు . అనంతరం మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పూజా శివ యాదవ్ ,టిడిపి యూత్ ఇంచార్జ్ రాజేష్, తెలుగుదేశం పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు దబ్బగుంట్ల సిద్దు ,సురేంద్ర , ఇటుకుల ప్రసాద్, తిప్పన జయ రామనాయుడు ,టిడిపి మండల యూనిట్ కన్వీనర్ తిప్పన సురేష్ నాయుడు, తిప్పన రాఘవేంద్ర, సన్నపురి శీను,ఇటుకుల కిషోర్ ,నాగయ్య యాదవ్ టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పులివెందులలో..




రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నారా లోకేష్ ముందుకెళ్తున్నారని తెదేపా శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో, ఆయన సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి, యువనాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం అంకితభావంతో పని చేస్తున్న నారా లోకేష్ నాయకత్వాన్ని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంక్షేమం--అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజాసేవే ధ్యేయంగా నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



**(అన్నమయ్య బ్యూరో)** **రాయచోటిలో..**
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు సంఘీభావం తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు లోకేష్ జన్మదిన వేడుకలలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు

## వరుణ్ హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం :** మండల కేంద్రంలోని వరుణ్ హైస్కూల్లో ఇవి రమణారెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటం పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారి శ్లోకాలను చదివారు. ఈ కార్యక్రమానికి వేద పండితులు శ్రీ పవన్ కుమార్ స్వామి పూజలు నిర్వహించి శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు విద్యార్థి విద్యార్థులకు ఉండాలని ఆయన దీవించారు. విద్యార్థి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, నాగార్జున, రామచంద్రా రెడ్డి, ఓబులపతి, రవికాంత్ రెడ్డి, బాల సుబ్బయ్య ఉపాధ్యాయునిలు కళ్యాణి, సౌజన్య, సుభాషిణి, శ్రీవాణి, సునీత, భారతి పాల్గొన్నారు.

## బ్రైట్ మైండ్ స్కూల్లో

మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు కరస్పాండెంట్ జి .శిల్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు హెడ్మాస్టర్ ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం ఉదయం వసంత పంచమి వేడుకల్లో భాగంగా సరస్వతి పూజ, లక్ష్మీ పూజ నిర్వహించారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలు కు అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల విద్యాసామాగ్రిని సరస్వతి అమ్మవారి చిత్రపటం వద్ద ఉంచి పూజ నిర్వహించారు. సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా పిల్లలందరికీ ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కర్రస్పాండెంట్ శిల్ప మరియు అధ్యాపక బృందం కోరుకున్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్లో ...



**వేంపల్లె – సూర్య వాస్తవం :**వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్‌లో వసంత పంచమి శుభ సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో దేవీ సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ఘనంగా నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ద్యాధిదేవత అయిన సరస్వతి దేవిని ప్రార్థిస్తూ, విద్యారంభానికి ఈ పర్వదినం ఎంతో ముఖ్యమని చైర్మన్ తన సందేశంలో పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడమే అక్షరాభ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ముఖ్యంగా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తేజ హై స్కూల్ లో

వసంత పంచమి పురస్కరించు కుని వేంపల్లెలోని తేజ హై స్కూల్ లో ప్రతిష్టించిన శ్రీ సరస్వతీ దేవికి విశేష పూజలు నిర్వహించామని తేజ హై స్కూల్ కరస్పాండెంట్ మహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా అర్చకులు కుమార స్వామి నేతృత్వంలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహంకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.అర్చకులు నేతృత్వంలో సరస్వతీ దేవి పాదాల వద్ద విద్యార్థుల పుస్తకాలు,విద్యా సామాగ్రిని ఉంచి ఆరాధించి విద్యార్థులతో మంత్రోచ్చారణ చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.వారు మాట్లాడుతూ వసంత పంచమి యావత్ భారదేశంలో విశేషంగా జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని విద్యావంతులు కావాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.